





## ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి మార్చి,04: ప్రజా జ్యోతి** మార్చి,01 నుండి చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో దరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండల తహశీల్దారు కార్యాలయంలో దరణి పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించి తగు సూచనలు, ఆదేశాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిర్దేశిత సమయంలోగా దరఖాస్తుల ప్రకారం రికార్డులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. మండలాల పరిధిలో ధరణి మాడ్యూల్స్ ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల వారీగా వ్యవసాయా విస్తరణ అధికారులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, ఆర్‌ఐలు, డిటిలతో కూడిన బృందం ఆర్జిదారుల భూములను పరిశీలించి రికార్డులో ఉన్న వాటిని సరిపోల్చుకొని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు.ఖమ్మం రూరల్ తహశీల్దారు పి.రాంప్రసాద్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పట్టాలిచ్చిన వారికి ఇందిరమ్మ ఇల్లు
## ఇవ్వాలి
2



# కాంగ్రెస్ హాట్ సీట్‌గా ఖమ్మం

**- అందరి కన్నూ ఈ సీటుపైనే - వీహెచ్, కుసుమ కుమార్‌ల దృష్టి**
**- ముగ్గురు మంత్రుల కుటుంబసభ్యుల కర్చీఫ్ - తమకే కేటాయించాలంటున్న సీపీఐ**

ఖమ్మం: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆశావహులకు ఖమ్మం సీటు హాట్ కేక్‌లా మారింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడంతో కాంగ్రెస్ పార్టీకి ఇది గ్యారెంటీగా మారింది. దీంతో అందరి కన్నూ ఖమ్మంపై పడింది. కాటికి కాళ్లు చాపుకున్న వారు కూడా మేము సైతం అంటున్నారు. ఇక్కడ ప్రధాన పోటీదారుగా ఉన్న మాజీమంత్రి రేణుకాచౌదరి రాజ్యసభకు వెళ్లడంతో మరికొందరికి ఇప్పుడు ఈ సీటుపై కన్నుపడింది. అయితే అదిష్టానం ఎవరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తుందన్నది పక్కన పెడితే ఎవరికి వారు తామే అర్హులమని కాంగ్రెస్‌లో ప్రచారం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తాజాగా సీనియర్ నేత విహెచ్ కూడా ముందు వరసలోకి వచ్చారు. నాకు అన్యాయం జరిగింది కనుక ఖమ్మం సీటు ఇవ్వాలన్నది ఆన అభిమతంగా ఉంది. ఇప్పటికే రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా వ్యవహరి స్తున్న ముగ్గురు మంత్రుల కుటుంబసభ్యులు టికెట్ రేసులో ఉండగా, ఇప్పుడు మరికొన్ని కొత్త ముఖాలు తెరపైకి వస్తున్నాయి. తమకంటే తమకే అవకాశం కల్పించాలంటూ పార్టీ సీనియర్లు బహిరంగంగా కోరుతున్నారు.

ఇలా ఖమ్మం టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న డజన్ మంది లీడర్లు ఎవరి ప్రయత్నాల్లో వారుంటే, పొత్తుల్లో భాగంగా ఈ సీటును తమకు కేటాయించాలని సీపీఐ పట్టుబడుతుండడం ఆసక్తి రేపుతోంది. మొత్తంగా ఖమ్మం పార్లమెంట్ కోసం కాంగ్రెస్‌లో పోటీ ఎక్కువయ్యింది. తొలుత ఇక్కడి నుంచి సోనియాను బరిలోకి దింపాలని రాష్ట్ర కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ మేరకు తీర్మానం కూడా చేసింది. అయితే అనూహ్యంగా సోనియా రాజ్యసబకు వెళ్లి పోయారు. కనుక ఆమె ఇక పోటీచేసే అవకాశం లేదు. ఒకవేళ ప్రియాంక ఓకే చెబితే ఇక పోటీ అన్నది ఉండదు. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ రాజకీయాల్లో ఉంటూ, సోనియా కుటుంబానికి వీరవిధేయుడిగా చెప్పుకునే వీహెచ్ కూడా ఖమ్మం సీటు కోసం పట్టుపడ్తున్నారు. తనకంటే అర్హతలెవరికి ఉన్నాయో చెప్పాలని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఇక కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమకుమార్ కూడా తాజాగా రేసులోకి వచ్చారు. హైదరాబాద్ సెంట్రిక్ గా పాలిటిక్స్ చేసే ఆయన, ఇటీవల ఖమ్మం డీసీసీ ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టి మరీ ఖమ్మం పార్లమెంట్ టికెట్ తనకివ్వాలని హైకమాండ్‌ను కోరారు. ఇక డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భార్య నందిని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్‌తో పాటు వ్యాపారవేత్త వీవీసీ రాజేందప్రసాద్ కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నారు. మాజీ కేంద్రమంత్రి రేణుకాచౌదరికి కాంగ్రెస్ ఇటీవల రాజ్యసభ సీటు కేటాయించడంతో ఆమె పోటీ నుంచి తప్పుకున్నారు. లేదంటే ఆమో కూడా రేసులో ఉండేవారే! మరోవైపు కామ్రేడ్లు కూడా ఖమ్మం సీటుపై కన్నేశారు. అసెంబ్లీ ఎన్నికల టైంలో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకొని, ఒక్క అసెంబ్లీ సీటుతో సరిపెట్టుకున్న సీపీఐ, ఇప్పుడు

మిగతా 2లో...

### ఇంటర్ పరీక్షల నిర్వహణ సరళిని తనిఖీ చేసిన

## జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం ప్రతినిధి మార్చి,04, ప్రజా జ్యోతి** ఇంటర్ మీడియట్ పరీక్షల నిర్వహణ సరళిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరం




రాజేంద్రనగర్ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన, ప్రహరీ గోడ భద్రత అంశాలను ఆయన పరిశీలించారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, ఎండల దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి...

మిగతా 2లో...

# పట్టాలిచ్చిన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

## గాయం తిరుపతిరావు: సిపిఎం పార్టీ మండల కార్యదర్శి





**పెనుబల్లి, మార్చి04 (ప్రజాజ్యోతి):** గత ప్రభుత్వం మండలంలోని పేద ప్రజలకు గృహ లక్ష్మీపేరట పట్టాలిచ్చి మోసం చేసిందని, ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల, గృహలక్ష్మి పథకం లో మోసపోయిన వారికి ఇల్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పెనుబల్లి మండల సిపిఎం పార్టీ కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షతన పెనుబల్లి మండల తహసిల్దార్, ఈఓఆర్డి కివినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం సెప్టెంబర్ లో గృహలక్ష్మి పథకం పేరిట పేద ప్రజలకు పట్టాలిచ్చి ఇంటి నిర్మాణం చేసుకోమని చెప్పటం జరిగింది. వారు ఇంటి నిర్మాణం చేసుకోవచ్చని ఇండ్లను కొత్తగా నిర్మాణం చేపట్టి పునాది లెవలకు తీసుకువచ్చారని కానీ ఇప్పటి ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని రద్దు చేయడంతో పేద ప్రజల బెంబేలెత్తుతున్నారని గత ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టినటువంటి ఇండ్లకు తక్షణమే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు,5 లక్షల తో పాటు కేంద్ర ప్రభుత్వం మరో 10 లక్షలు ఇవ్వాలని ఇంటి స్థలం లేని వారికి తక్షణమే ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం గృహలక్ష్మి పథకం లో పట్టాలు పొందిన మండలపాడు గ్రామానికి చెందిన నాగ సుజాత, సాంబారు కనకదుర్గ, సమ్మెట నందిని, గాయం శ్రీదేవి, గోసు చుక్కమ్మ తదితరులు ఇంటి నిర్మాణం లో ఉన్నారు. అలాగే పెనుబల్లి మండలంలో నిర్మాణం లో ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల పథకం లో మొదటి లిస్ట్ లోనే ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో కందె సత్యం, తోట ప్రసాద్, సమ్మెట నాగేశ్వరరావు, సంబారు రామారావు, గోసు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం హాట్ (మొదటిపేజీ తరువాయి)

తమకొక పార్లమెంట్ సీటు కేటాయించాలనే డిమాండ్ పెట్టింది. రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్‌తో చర్చలు జరిపినప్పటికీ పొత్తులు, సీట్ల సర్దుబాటుపై నిర్ణయం హైకమాండ్‌దేనని ఇక్కడి లీడర్లు స్పష్టం చేయడంతో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో సీపీఐ జాతీయ నేతలు చర్చించినట్టు సమాచారం.

రాష్ట్రంలో తమకు పట్టున్న ఐదు అప్షన్లను కాంగ్రెస్ ముందుకు తెస్తున్నారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ, భువనగిరి, పెద్దపల్లి స్థానాల్లో ఏదో ఒకటి కేటాయించాలని కోరుతున్నారు. ఇటీవల కొత్తగూడెం అసెంబ్లీ సీటును గెల్చుకోవడంతో పాటు సంస్థాగతం గా బలంగా ఉన్న ఖమ్మం పార్లమెంట్? స్థానం వైపే సీపీఐ మొగ్గుచూపుతోంది. 2014 ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌తో సీపీఐ పొత్తు పెట్టుకోగా, ఖమ్మం సీటును సీపీఐకి ఇచ్చారు. ఆ పార్టీకి అప్పుడు రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న కె.నారాయణ ఖమ్మం లోక్‌సభ సెగ్మెంట్ నుంచి పోటీ చేసి మూడో స్థానంలో నిలిచారు. మళ్లీ ఇప్పుడు తమకే కేటాయించాలని సీపీఐ కోరుతోంది. 2014 ఎన్నికల్లో వైసీపీకి సీపీఎం మద్దతివ్వగా, అప్పుడు వైసీపీ తరపున పోటీ చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గెలిచారు. ఇప్పుడు ఆయన కాంగ్రెస్‌లో ఉండగా, సొంత తమ్ముడు ప్రసాద్ రెడ్డికి టికెట్ ఇప్పించుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. మొత్తంగా ఇప్పుడు ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. హైకామండ్ ఎవరిని ఆదరిస్తుందో చూడాలి.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే కాంగ్రెస్ ధ్యేయం

## - కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి



**మరిపెడ మార్చి 4 (ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్ చొరవతో గ్రామాల్లో అంతర్గత రహదారులు వేస్తున్నట్లు కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి అన్నారు. సోమవారం మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి రెవిన్యూ పరిధిలోని లూనావ తండాలో కాంగ్రెస్ నాయకుడు లూనావత్ వెంకన్న ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకన్నమాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రునాయక్ చొరవతో ఎం ఆర్ ఎం జి ఎస్ నిధులు రూ. 5లక్షలతో ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు పదేళ్లుగా అణచివేతకు గురై తట్టుకోలేక మార్పు కోరుకున్నారని అన్నారు. కాంగ్రెస్ అంటేనే నమ్మకం అని, కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని, అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 4గ్యారంటీలను అమలు చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రవాణ సౌకర్యం, వానా కాలంలో బురద రహదారులు ఉండకుండా అంతర్గత రహదారులు కూడా వెను వెంటనే నిర్మిస్తుందన్నారు.ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ పని చేయటమే తమ లక్ష్యమన్నారు. భవిష్యత్ లో గ్రామస్తులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించేలా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో లూనావత్ తండా కాంగ్రెస్ నాయకులు లూనావత్ వెంకన్న, లక్ష్మి, హట్టి నాయక్, బిక్షం బానోతు బిక్షం బానోతు శంకర్, బానోతు బిల్లు, రెడ్డి జత్రం,బద్రు,రవి,బానోతు సైదులు, తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగం సాధించిన గౌషియాకు ఘన సన్మానం



తల్లాడ, మార్చి 4 (ప్రజా జ్యోతి న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన టీజీటీ ఫలితాల్లో తల్లాడ ఎన్టీఆర్ కాలనీకి చెందిన షేక్. గౌసియా జ్యోతిరావు పూలే గురుకులంలో ఇంగ్లీష్ టీచర్ గా ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులు గౌసియా టీచర్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ కాలనీ యూత్ సభ్యులు వేముల కోటేశ్వరరావు, చల్లా రాము, తమ్మిశెట్టి గోపి, బత్తుల గోపి, దేవళ్ళ రాము, ఎర్రం రామకృష్ణ, ఉదయ్, నవీన్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల నిర్వహణ సరళిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం ప్రతినిధి మార్చి,04, ప్రజా జ్యోతి**



ఇంటర్ మీడియట్ పరీక్షల నిర్వహణ సరళిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరం రాజేంద్రనగర్ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన, ప్రహరీ గోడ భద్రత అంశాలను ఆయన పరిశీలించారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, ఎండల దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీఫ్ సూపరింటెండెంట్ తో సహా ఇన్విజిలేటర్లు, పరీక్షా నిర్వహణ విధులకు కేటాయించిన ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి, లోనికి అనుమతించాలని, సెల్ ఫోన్ ను అనుమతించకూడదని కలెక్టర్ భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ , అధికారులు తదితరులు ఉన్నారు.

# రాంనారాయణకు కూనంనేని, నందిని పరామర్శ



**ఖమ్మం మార్చి 4 ప్రజాజ్యోతి**

ఖమ్మం టియుడబ్ల్యూజె (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, కాంగ్రెస్ నేత మల్లు నందిని పరామర్శించారు. ఇటీవల రాంనారాయణ గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకున్న విషయం విధితమే. సోమవారం ఖమ్మం బైపాస్ రోడ్డులోని రాంనారాయణ ఇంటికి కూనంనేని సాంబశివరావు, మల్లు నందిని వెళ్లి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, బుల్లెట్ బాబు, పసుపులేటి దేవేందర్, టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు వై. మాధవరావు %జవ%. చెరుకుపల్లి శ్రీనివాస్, జనార్ధనాచారి, కళ్యాణ్, రమేష్ తదితరులు ఉన్నారు.

## బిజెపి మండల అధ్యక్షులుగా అల్లిక శ్రీకాంత్



**ముదిగొండ మార్చి 04(ప్రజాజ్యోతి)**
మండల కేంద్రమైన ముదిగొండ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా,ముదిగొండ గ్రామానికి చెందిన అల్లిక శ్రీకాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ఆపార్టీ జిల్లా అధ్యక్షపాధ్యక్షులు గల్లా సత్యనారాయణ, యరబోలు వేణుగోపాల్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగా వారు మండల బిజెపి మండల అధ్యక్షులుగా ఎన్నికైన అల్లిక శ్రీకాంత్ కు నియమాకపత్రాన్ని వారు అందజేసినట్లు పేర్కొన్నారు.నామీద నమ్మకంతో మండల అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు అల్లిక శ్రీకాంత్ బిజెపి జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## దివ్యాంగులకు ఉపకరణాలను అందించిన మంత్రి పొంగులేటి

**కూసుమంచి మార్చి04 ప్రజాజ్యోతి**



తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయంలో సోమవారం దివ్యాంగులకు ఉపకరణాల అందజేతలో భాగంగా 12 మందికి వాహనాలు అందజేశారు. ఒక్కో వాహనం రూ. 1,17,500 ల చొప్పున రూ. 14,10,000 విలువచేసే 12 వాహనాలు దివ్యాగులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి దివ్యాంగులను పేరు పేరునా పలకరించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తోందని అన్నారు. మిగిలిన వారందరికి ఉపకరణాలు అందిస్తానని మంత్రి ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, ఏసీపీ తిరుపతి రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు, జర్నలిస్టులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి

**గిరిజన సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ గుగులోత్ సురేష్ నాయక్.**

**తిరుమలాయపాలెం, మార్చి 4, ప్రజాజ్యోతి :**



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు, జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ గుగులోత్ సురేష్ నాయక్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పత్రికా ప్రకటన ద్వార కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాల్లో పాల్గొని తమ జీవితాన్ని నాశనం చేసుకున్నామని కేసులు ఎదుర్కొంటూ ఉద్యమంలో పాల్గొని ఉద్యోగాలు రాక నిరుద్యోగులుగా మిగిలామని త్వరలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ఇందిరమ్మ ఇండ్లను ఉద్యమకారులకు, జర్నలిస్టులకు మంజూరు చేయాలనీ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి అవకాశాల్ని కల్పించాలని జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే విధంగా కార్యాచరణ రూపొందించాలని కోరారు.

### ఖమ్మంలో కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ స్టోర్‌ను ప్రారంభించిన

# శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి





**ఖమ్మం మార్చ్ 4 ప్రజా జ్యోతి**
సంస్థ యొక్క 59వ స్టోర్ ఇది బీ ప్రస్తుతం ఉన్న కళామందిర్ స్టోర్‌ను కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్‌గా ఆధునీకరించారుతెలంగాణా, మార్చి 04, 2024: ఎథ్నిక్ అపెరల్ రిటైలర్ సాయి సిల్క్స్ కళామందిర్ లిమిటెడ్ (%యాఖూ%) తమ కార్యకలాపాలను మరింత విస్తృతం చేసే దిశగా, కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ ఫార్మాట్‌లో ఖమ్మంలోని బైపాస్ రోడ్‌లో తమ 59వ స్టోర్‌ను ప్రారంభించింది. దీనితో పాటుగా కస్బా బజార్ లో ఉన్న కళామందిర్ స్టోర్‌ను కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ ఫార్మాట్లోకి మార్చింది. ఈ స్టోర్ ను శ్రీ త్రిదండి అహోబిల రామానుజున జీయర్ స్వామి ప్రారంభించారు. తెలంగాణలో సంస్థకు ఇది 26వ స్టోర్. ఈ స్టోర్ బనారసి, పటోలా, కోట, పైథాని, ఆర్గాంజ, కుప్పడం మరియు కాంచీపురం పట్టు చీరలు వంటి ప్రీమియం ఎథ్నిక్ చీరలు %ఉ% వివాహ, అకేషన్ వేర్ కోసం హ్యాండ్లూమ్‌లను అందిస్తుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక మరియు తమిళనాడులో విస్తృత స్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంస్థ, అల్ట్రా-ప్రీమియం మరియు ప్రీమియం చీరలు, లెహంగాల తో పాటుగా పురుషులు మరియు పిల్లల సంప్రదాయ వస్త్ర శ్రేణి సహా అనేక రకాల ఉత్పత్తులను అందిస్తుంది.సాయి సిల్క్స్ కళామందిర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్ చలవాడి మాట్లాడుతూ, “ఈ ప్రాంతంలో రిటైల్ కార్యకలాపాలను విస్తరింపజేస్తున్నందుకు సంతోషిస్తున్నాము. ఇప్పటికే తెలంగాణా లో మమ్మల్ని సాదరంగా స్వాగతించారు. ఈ కారణం చేతనే ఇక్కడ మాకు అత్యధిక సంఖ్యలో స్టోర్ లు వున్నాయి. ప్రణాళికాబద్ధమైన రిటైల్ విస్తరణ వ్యూహం ద్వారా, ఎత్నిక్ వేర్ మార్కెట్‌లో మా కార్యకలాపాలను విస్తరించడం ద్వారా వృద్ధిని సాధించడానికి కట్టుబడి ఉన్నాము..” అని అన్నారు. “2023 ఆర్థిక సంవత్సరంలో, తమ మొత్తం ఆదాయం లో 44.90% ను తెలంగాణ అందించిందని గుర్తించాము. తెలంగాణలో మరో అధ్యాయానికి తెరతీసే ప్రయాణాన్ని ప్రారంభించినందున, మా విజయ పథాన్ని కొనసాగించడానికి సిద్ధంగా ఉన్నాము ”అని ప్రసాద్ చలవాడి తెలిపారు.భారతదేశపు అతిపెద్ద చీరల మార్కెట్ కావడంతో పాటుగా చీరల విక్రయాలలో 50% వాటా కలిగిన దక్షిణ భారత మార్కెట్‌పై దృష్టి పెట్టాలని %యాఖూ% యోచిస్తోంది.

## ఒకే సారీ రెండు ప్రభుత్వ ఉద్యోగాలు

# సాధించిన రామకృష్ణపురం మహిళ

**చింతకాని మార్చి 4 ప్రజా జ్యోతి.**
ప్రభుత్వ ఉద్యోగం సాదించాలి అంటే విపరీతమైన పోటీ ఉన్న ఈ రోజుల్లో ఒక ఉద్యోగం సాధించాలంటే ఎంతో కష్టపడాలి. అలాంటిది. చింతకాని మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన చెరుకు స్వప్న %ష/శీ% సట్టు వెంకట్రావు ఏకముగా రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికై ఔరా అనిపించింది. గత నెల క్రితం జిల్లా కోర్ట్ లో జూనియర్ అస్సిటెంట్ ఉద్యోగం సాధించి



విధుల్లో చేరిన స్వప్న నెల తిరగక ముందే గురుకుల తిరగక ముందే తెలంగాణ గురుకులం లో గణిత ఉపాద్యురాలుగా ఉదోగం సాధించింది. ఈ రోజు అపోయింట్మెంట్ ఆర్డర్స్ నాలుగు గంటలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మరికస్పాట్లో అందుకోనున్నది. తన భర్త సట్టు వెంకట్రావు ఎక్కువగా చదువుకోక పోయిన తనను అన్నివిధాలుగా ప్రోత్సహించటం వల్ల ఈ ఉదోగం సాదించగలిగాన్ని స్వప్న పేర్కొన్నది

## నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

**చింతకాని.. మార్చి 4 ప్రజాజ్యోతి**
నాగులవంచ గ్రామం లో గజగిరి లక్ష్మీనరసింహస్వామి మరియు కోదండరామస్వామి ఆలయ పాలకవర్గం ప్రమాణ స్వీకారం సోమవారం సాయంత్రం రామాలయంలో వేద పండితుల ఆశీర్వాదాలు నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం



చేయడం జరిగింది.ఆలయ కమిటీ చైర్మన్ గా నారగాని శ్రీనివాసరావు ఆలయ ధర్మకర్తల సభ్యులుగా వెచ్చ మంగయ్య ఎల్లంపల్లి చిన్నప్పారావు కంభం సునీత గురిజాల జయకుమార్ మాగం వెంకటేశ్వర్లు బూర వీరబాబుచే ఇన్స్పెక్టర్ సమత ప్రమాణం చేయించారు.అనంతరం ఆలయ పాలకవర్గం సభ్యులు ని గ్రామస్తులు,గౌడ యూత్ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఏసీ సులోచన ఈవో రామకోటేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాడ దుర్గాప్రసాద్ ఎంపీపీ కోపూరి పూర్ణయ్య మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, పాతర్లపాడు ఎంపీటీసీ బొర్రా ప్రసాద్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంభం వీరభద్రం నాగులవంచ సర్పంచ్ ఆలస్యం నాగమణి సీతంపేట సర్పంచ్ నారపోగు కొండలరావు ఎంపీటీసీ సభ్యులు కంభం సరోజిని మునుకుట్ల నాగరత్నం నారపోగు యాకోబు,కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, మండలకాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, బీసీ సెల్ అధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు,మండల న ముత్తినేని వెంకటేశ్వర్లు, ఆలస్యం బసవయ్య, మద్దినేని వెంకటేశ్వర్లు, అనగాని రామారావు,మండల నాయకులు మునుకుంట్ల సుబ్బారావు,అంబాల వెంకన్న, మల్లెల, వెంకన్న యేసు గోపయ్య,వీరదాసు దేవాలయ భక్త బృందము మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాల సాధనకై కృషి చేయాలి

**- విద్యార్థులు భయాందోళనకు గురి కావద్దు. - రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ట్రై కార్ జీఎం**



కారేపల్లి,మార్చి 4, ప్రజా జ్యోతి : ఉత్తమ ఫలితాల సాధనకై ఉపాధ్యాయులు కృషి చేయాలని పరీక్షల సమయంలో విద్యార్థులు భయాందోళనలకు గురికావద్దని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ట్రై కార్ జనరల్ మేనేజర్ కే శంకర్రావు, డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి అన్నారు. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలకు సోమవారం ఆకస్మిక సందర్శన చేశారు. తరగతి గదులలో విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించి వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు భయాందోళనకు గురికా వద్దని సూచించారు. ఆత్మవిశ్వాసంతో చక్కగా పరీక్షలు రాసి 10 జీపీఏ సాధించాలని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు సందర్భంగా కావున గురించి విద్యార్థులకు పరీక్ష సమయంలో కావలసిన స్టేషనరీ సామాగ్రి 10 విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు అదేవిధంగా విద్యార్థులకు అందిస్తున్న మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు పాఠశాల పరిసరాలు పర్యవేక్షణ తీరు నిర్వహిస్తున్న విధానం పట్ల ప్రధానోపాధ్యాయులు నామానాయక్ ను అభినందించారుఈ కార్యక్రమంలో ఏటీడీవో జహీరుద్దీన్, ఏ సి ఎం డి డి నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామా నాయక్, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయ ఇంజనీరింగ్ కళాశాలలో యూత్ ఎంపవర్మెంట్‌పై అవగాహన సదస్సు



**కొణిజర్ల మార్చి 4 ప్రజాజ్యోతి**
స్థానిక విజయ ఇంజనీరింగ్ కళాశాల నందు యూత్ ఎంపవర్మెంట్ పై అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి రామకృష్ణ మట్ నుంచే నుంచి స్వామి బోధమయానంద ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . విద్యార్థులను ఉద్దేశించి తన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితం యూనిక్ అని తన సొంత ఐడెంటిటీని క్రియేట్ చేసుకొని మదర్ ఇండియా గర్వించేలా జీవించాలని తెలియజేశారు. తమలో ఉన్న అమితమైన శక్తిని కనుగొని ఆ శక్తిని తమ విజయాల కోసం ఉపయోగించుకోవాలి అని. స్వామి వివేకానంద చెప్పినట్లు బలమైన శక్తి , బలహీనతే నీ మరణం అని గుర్తు చేశారు. మహాభారతంలో అర్జునుడు తన అస్త్ర శాస్త్రాలు వదులుకొని యుద్ధభూమి నుంచి నిష్క్రమించిన ప్పుడు , శ్రీకృష్ణుడు తనలో ఉన్న అమోఘమైన శక్తిని వ్యక్తిని మేల్కొల్పి యుద్ధానికి తయారుచేసిన సన్నివేశాన్ని విద్యార్థులకు గుర్తుచేశారు. విద్యార్థులు అర్జునుడు లాగా తమలో ఉన్న మహా శక్తులను కనుగొని వాటిని తమ జీవిత గమనంలో ఉపయోగించుకోవాలని చెప్పారు.ఇంజనీరింగ్ విద్యార్థులు అందరూ క్రమశిక్షణ , తమకంటూ సొంత విలువలు పెంపొందించుకుని చదువు పైన పూర్తి ఏకాగ్రత కలిగి ఉండాలని ఆకాంక్షించారు.విద్యార్థులకు ఆయన దీవెనలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి జాన్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి చిన్నయ్య, డీన్ డాక్టర్ శ్రీనివాసరావు ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆయేషా తరుణం వివిధ విభాగాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## శెట్టి రంగారావుని పరామర్శించిన మల్లు నందిని విక్రమార్క



**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 4 ప్రజా జ్యోతి.**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 58 వ డివిజన్ కు చెందిన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి శెట్టి రంగారావు ఇటీవల కాలుకు శస్త్ర చికిత్స జరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు అని తెలిసి వారి నివాసంలో రంగారావు ని పరామర్శించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు

## ఒకేసారి నాలుగు ఉద్యోగాలకు ఎంపికైన కత్తుల వినీల



**ఖమ్మం మార్చి 4 ప్రజా జ్యోతి**
ఖమ్మం నగరం టేకులపల్లి కేసీఆర్ టవర్స్లో నివాసం ఉంటున్న నిరుపేద యువతి కత్తుల వినీల ఒకేసారి నాలుగు ఉద్యోగాలకు ఎంపికయ్యారు . ఇటీవలే ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో గురుకుల టీజీటీ , పీజీటీ , జూనియర్ లెక్చరర్ , డిగ్రీ లెక్చరర్ పోస్టులలో ఘనవిజయం సాధించారు . తండ్రి కత్తుల వీరనరసింహ 2011లో మృతి చెందారు . వీరిది పేద కుటుంబం . తల్లి వెంకటలక్ష్మి వీరిడి చిన్నపాటి హోటల్. రేఅక్కడితే డొక్కాడని కుటుంబం . సోదరి వివేక ఎంఏ (తెలుగు) చదివారు . కత్తుల వినీల డిగ్రీలో బీఈడీ , ఎంఏ (ఆంగ్లం) , ఎల్ఎల్ బి , ఎంఏ (సోషియాలజీ) పూర్తి చేశారు . రఘునాథ పాలెంలోని మైనార్టీ గురుకుల విద్యాలయంలో పొరుగు సేవల ఆంగ్ల అధ్యాపకురాలిగా పనిచేశారు .

## ఉచిత చేతి పంపు ఏర్పాటు



**కల్లూరు మార్చి 04 (ప్రజాజ్యోతి):**
మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామపంచాయతీ నందు మాజీ వార్డు సభ్యులు ఇనపనూరి జమలయ్య కృషితో 'సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్' కార్యదర్శి రెవ పి ఏనోశ్ కుమార్ ఆధ్వర్యంలో 'వెల్స్ ఫర్ లైఫ్' అధ్యక్షులు మైఖేల్ వైజర్ సహకారంతో ఉచిత చేతిపంపు ఏర్పాటు చేయడం జరిగింది. సోమవారం 'వెల్స్ ఫర్ లైఫ్' అధ్యక్షులు మైఖేల్ వైజర్, సిడిఎ కార్యదర్శి రెవ పి ఏనోష్ కుమార్ లు సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటి అవసరత ఎక్కువగా ఉందని 11వ వార్డు మాజీ సభ్యులు ఇనపనూరి జమలయ్య మా దృష్టికి తీసుకొచ్చారని అన్నారు.ప్రజల అవసరాల దృష్ట్యా తక్షణమే స్పందించి ఉచిత బోరు ఏర్పాటుకు సుమారు 80 వేలు రూపాయలు సహాయం అందించిన వేల్స్ ఫర్ లైఫ్ సంస్థ, సి డి ఎ స్వచ్ఛంద సేవా సంస్థలకు వార్డు సభ్యులు ఇనపనూరి జమలయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వార్డు సభ్యులుగా ప్రజల సమస్యలపై ప్రత్యేక చొరవ తీసుకొని వారి అవసరతను తీర్చినందుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొల్లమందల ప్రసాద్,ఏఎంసి వైస్ చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు,కాటేపల్లి రజిని,వల్లభనేని రవి, వల్లపునేని శ్రీను,ఇనపనూరి ముత్తయ్య,కాటమనేని వీరభద్రం,బొక్క వెంకటేశ్వరరావు,పరిగడుపు వెంకటేశ్వర్లు,పరిగడుపు బాబురావు, దొడ్డపునేని రవి, కొమ్మినేని రాము,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ల సమస్యల పై మంత్రి పొంగులేటి కి టి.యు.డబ్ల్యు.జే వినతి

**సత్తుపల్లి, మార్చి 05(ప్రజాజ్యోతి)**
దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టి.యు.డబ్ల్యూ.జె – హెచ్ 143 సత్తుపల్లి డివిజన్ నాయకులు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాఘమయి లకు వినతిపత్రం అందజేశారు. సోమవారం సత్తుపల్లి వచ్చిన మంత్రి పొంగులేటిని టి.యు.డబ్ల్యూ.జె డివిజన్ అధ్యక్షులు జమ్మల రాజేష్ రెడ్డి అధ్యక్షతన జర్నలిస్టులు కలిసి పలు సమస్యల పై వినతి పత్రం అందజేశారు. అనంతరం మంత్రి పొంగలేటి ఎమ్మెల్యే మట్టాను జర్నలిస్ట్ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కోశాధికారి తోట కిరణ్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో దిగువ మధ్యతరగతి, నిరుపేద కుటుంబాల జర్నలిస్ట్ లు పెరిగిన ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజు లతో జీతాలు లేని జర్నలిస్టుల బ్రతుకులు భారంగా మారుతున్నాయనీ వివరించారు. దశాబ్దాల కలగా మిగిలిపోయిన జర్నలిస్టుల ఇళ్ళు, ఇంటి స్థలాల సమస్యను సత్వరమే పరిష్కరిస్తూ జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి.యు.డబ్ల్యూ.జె డివిజన్ నాయకులు బొల్లిపోగు సురేష్, నర్రా అరుణ్, పూరేటి శ్రీనివాస్, ఈదుల రమేష్, బేతి ఆనంద్, ఎస్.కే రఫీ, నల్లంటి మోహన్, మారోజు అశోక్ కుమార్, ఎం.డి మేహరాజ్, బండారు ఉమా, లంకా రాజేష్, రాంప్రసాద్, బత్రా శ్రీను, ఎస్.కే జాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## కారేపల్లి పెద్దమ్మ తల్లి ఆలయ అధ్యక్షుడిగా తురక నారాయణ

కారేపల్లి, మార్చి4, ప్రజా జ్యోతి



సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో కొలువై ఉన్న పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ అధ్యక్షుడిగా తురక నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమ వారం ఆలయంలో గ్రామంలోని ప్రజల సమక్షంలో సమావేశం నిర్వహించి, నూతన ఆలయ కమిటీని ఎన్నుకు న్నారు. అధ్యక్షుడిగా తురక నారాయణ, ఉపాధ్యక్షుడిగా తురక రాంబాబు, కార్యదర్శిగా గొడుగు శ్రీనివాస్, కోశాధికారిగా పేర్ని వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా తురక కోటేశ్వరరావు లతో పాటు 20 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. తమను ఆలయ కమిటీగా నియమించిన గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు తురక నారాయణ మాట్లాడుతూ ఆలయాభివృద్ధికి నాశక్తివంచన లేకుండా భక్తుల, ప్రజలందరి సమన్వయంతో నా శక్తి వంచన లేకుండా తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## పాలనలో కొత్త చరిత్ర సృష్టించనున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

### మండల నాయకుడుగుగలోత్ శ్రీను నాయక్.

కారేపల్లి, మార్చి4, ప్రజా జ్యోతి



తెలంగాణ రాష్ట్ర ప్రజ ల ఆకాంక్షల మేరకు ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో కొత్త చరిత్ర సృష్టించందని సింగరేణి మండల కాంగ్రెస్ నాయకుడు గుగులోత్ శ్రీను నాయక్ అన్నారు. సోమవారం కారేపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పాలనలో అవినీతిమయం ఎక్కువైపోయిందని అన్ని వర్గాలు అసంతృప్తి చెందడంతోనే గత ప్రభుత్వం అధికారం కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమని, ఆ దిశగానే ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాటి నుంచి నేటి వరకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ప్రజలపై ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. 200 యూనిట్ల వరకు కరెంట్ బిల్లు లేకుండా విద్యుత్ సరఫరా చేయడం సాహసోపేతమైన నిర్ణయం అని, నేడు తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఈ పథకంతో పేద కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయన్నారు. త్వరలో ప్రభుత్వం సొంత ఇంటి కల నెరవేర్చేందుకు అవసరమైన ఆర్థిక సహాయం అందజేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. అవినీతి లేని సంక్షేమ అభివృద్ధి రాష్ట్రంగా రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడనుందని అన్నారు.

## పరామర్శ

చింతకాని. మార్చి 4 (ప్రజా జ్యోతి)

ఇటీవల అనారోగ్యాన్ని గురై మరణించిన సిపిఎం చింతకాని మండల కమిటీ సభ్యులు వందనం గ్రామానికి చెందిన షేక్ జానీ మియా గారి కుటుంబాన్ని పరామర్శించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకిరాములు నన్నక కృష్ణమూర్తి పర్వతలింగా జారి నారపోగు నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత



కారేపల్లి, మార్చి4, ప్రజా జ్యోతి

అక్రమంగా నిలువ ఉంచిన రేషన్ బియ్యంను దాడి చేసి పట్టుకున్న సంఘటన సోమవారం మండలలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి జిల్లా సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ విజయబాబు తెలిపిన వివరాల ప్రకారం సింగరేణి మండలంలో రేషన్ బియ్యం అక్రమంగా నిలువ ఉంచారని విశ్వసనీయ సమాచారంతో దాడి చేశామన్నారు. మండల పరిధిలోని బిక్యాతండా గ్రామంలో బానోతు విజయ, వాంకుడోత్ రాములు, వాంకుడోత్ బన్సీ, లావుడియా తండ గ్రామానికి చెందిన భూక్యాసాగర్, భుక్య రాము, భూక్య రామదాసులు తమ ఇళ్లలో అక్రమంగా 37 క్వింటాల రేషన్ బియ్యం నిల్వచేసి పక్కదారి పట్టించేందుకు ఉంచారని విశ్వసనీయ సమాచారంతో దాడి చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. బియ్యాన్ని పంచనామా నిర్వహించి దగ్గర్లోని రేషన్ డీలర్ కు అందజేశామని, తర్వాత ఎమ్మెల్సీ పాయింట్ కి తరలిస్తామన్నారు. ప ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కోసం అందజేస్తున్న రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచితే సహించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ దాడులలో సివిల్ సప్లై ఆర్ఐ ఏ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ లో కూడా రాణించాలి

### యూనివర్సల్ కరస్పాండెంట్ టీకే ప్రసన్నన్

తల్లాడ, మార్చి 4 (ప్రజా జ్యోతి న్యూస్)



హైదరాబాద్ లో జరిగిన సౌత్ ఇండియన్ కరాటే ఛాంపియన్ షిప్ లో ప్రథమ స్థానంలో నిలిచిన తల్లాడ యూనివర్సల్ పూర్వ విద్యార్థి కె. రాకేష్ ను పాఠశాల యాజమాన్యం సోమవారం సన్మానించారు. కరాటే మాస్టర్ జి శ్రీకాంత్ శిక్షణలో కరాటే నేర్చుకొని సౌత్ ఇండియన్ కరాటే ఛాంపియన్ షిప్ లో స్థానంలో నిలిచిన ఆయనను యూనివర్సల్ కరెస్పాండెంట్ టీకే ప్రసన్నన్ శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చతువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ లో కూడా ముందుండాలని సూచించారు. యూనివర్సల్ విద్యాలయంలో ఎల్ కె జీ నుండి టెన్త్ వరకు చదివిన రాకేష్ ప్రస్తుతం ఏం బి బి ఎస్ ద్వితీయ సంవత్సరం చతువుతున్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఛాంపియన్షిప్ షిప్ తీసుకొచ్చిన రాకేష్ ను డైరెక్టర్ మేరీ సోఫియా, ఇంచార్జి ప్రిన్సిపాల్ యాకోబ్, ఉపాధ్యాయులు అభినందిచారు.

## కాంట్రాక్ట్ పనులకు పంచాయతీ ట్రాక్టర్ వినియోగం

- నాణ్యతలేని ఇసుకతో రహదారి పనులు

- అధ్వానంగా మారిన సిసి రహదారి నిర్మాణ పనులు - నాణ్యతకు త్రిలోదకాలు. పర్యవేక్షణ కరువు



కారేపల్లి, మార్చి 4, ప్రజాజ్యోతి : గ్రామపంచాయతీ లలో ఎక్కువ సంవత్సరాలు మన్నిక ఉండే విధంగా సిసి రహదారి పనులకు ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు మంజూరు చేసి నాణ్యతగా ఉండాలని ఆదేశిస్తే దానికి భిన్నంగా నిర్మాణపు పనులు చేపట్టే కాంట్రాక్టర్ తన స్వలాభం కోసం నాణ్యతకు త్రిలోదకాలు ఇవ్వడంతో వేసిన రహదారి ఎన్ని రోజులు ఉంటుందనేది ప్రశ్నార్ధకంగా మారింది, రహదారి నిర్మాణాల్లో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ల ఇష్ట రాజ్యాంగా మారింది. కాంట్రాక్టర్ ఇష్ట రీతిగా వ్యవహరించడంతో మండల పరిధిలోని గుప్పెళ్ళగూడెం ఎస్సీ కాలనీలో నిర్మాణం పూర్తి చేసుకున్న సిసి రహదారి వేసిన కొద్ది రోజులకే అధ్వానంగా మారింది ఇదే రీతిలో మండలంలోని మరొక రహదారి ప్రత్యక్షం కావడానికి కాంట్రాక్టర్ తన పని తాను చేసుకోబోతున్నాడు. దీనికి సంబంధించి వివరాలు సింగరేణి మండలం దుబ్బ తండ గ్రామంలో సీసీ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయి వినియోగించే మెటీరియల్ ఇసుక క్వాలిటీ లేదు వాగులలో లభించే ఇసుక లాగా కనపడుతుంది దీనికి తోడు మెటీరియల్ మిక్సింగ్ లో సిమెంటు తక్కువ మోతాదులో వినియోగిస్తున్నారు. ఇకపోతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిక్సర్ లో 10 సిమెంట్ బస్తాలు ఏడు కంకర, మూడు ఇసుక వేయాల్సి ఉండగా అలాంటిది ఏమి పట్టించుకోకపోవడంతో పాటు ఇష్టం వచ్చిన రీతిలో ఆరు బస్తాలు సిమెంటుకు అధిక మొత్తంలో ఇసుక కంకర కలిపి రహదారి నిర్మాణం చేస్తున్నారు. కాగా గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకర్ ను సంబంధిత కాంట్రాక్టర్ ట్యాంకర్ ను సంబంధిత నిర్మాణపు పనులలో వినియోగిస్తున్నాడు. ఈ విషయమై ఫోన్ ద్వారా కాంట్రాక్టర్ ను వివరాలు అడిగితే జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం పంచాయతీ వాటర్ ట్యాంకర్ ను వినియోగిస్తున్నామని తెలపడం గమనార్హం. అదేవిధంగా నిర్మాణ పనుల వద్ద సరైన పర్యవేక్షణ లేదనేది స్పష్టంగా అర్థం అవుతుంది రహదారి నిర్మాణ పనులలో నాణ్యతగా ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయ్యే అవకాశం ఉంది. పంచాయతీ వాటర్ ట్యాంకర్ వినియోగంపై ప్రత్యేక అధికారిని వివరణ కోరగా కాంట్రాక్టు పనులకు వినియోగించకూడదని తెలిపారు. పనుల నాణ్యత విషయమై పంచాయతీరాజ్ ఏఈ వాసును వివరణ అడగ్గా నాణ్యతలేని ఇసుక అక్కడ ఉన్న మాట వాస్తవమేనని అది వినియోగించరాదని భద్రాచలం ఇసుక వాడాలని తెలిపినట్టు చెప్పారు. నిబంధనలకు అనుగుణంగా కాంక్రీట్ పనులు పూర్తి చేయకపోతే బిల్లులు నిలిపివేస్తామని తెలిపారు.

# ఘనంగా ప్రెస్ క్లబ్ కార్యాలయ ప్రారంభోత్సవ వేడుకలు

**- ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కీలకం:ఎస్ఐ మధుబాబు - ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధి పత్రికలు:**

**- ఎంపీడీఓ లకావత్ రాజు**

**- జర్నలిజం మౌలిక సూత్రాలకు అనుగుణంగా మీడియా పని చేయాలి: సీనియర్ పాత్రికేయులు పల్లా కొండలరావు**




**బోనకల్,మార్చి4, ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలో డిసిసిబి బ్యాంక్ ఫస్ట్ ఫ్లోర్ నందు నూతనంగా ఏర్పాటు చేయబడిన బోనకల్ ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని సోమవారం ఎంపీడీఓ లకావత్ రాజు,ఎస్ఐ కడగండ్ల మధుబాబు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అతిథులుగా పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చింతల చెరువు కోటేశ్వరరావు, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు,సీనియర్ పాత్రికేయులు పల్లా కొండలరావు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,మాజీ జెడ్పిటిసి బానోత్ కొండా,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు,టిడిపి మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ,సిపిఐ పార్టీ మండల కార్యదర్శి యంగల ఆనందరావు,వైఎస్ఆర్టిపి మండల అధ్యక్షుడు షేక్ మౌలాలి,డిసిసిబి బ్యాంక్ మేనేజర్ లు పాల్గొన్నారు.అనంతరం ఎస్ఐ,ఎంపీడీఓలు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి జర్నలిజం అని,జర్నలిస్టులు వాస్తవాలను వెల్లడించాలని నిష్పక్షపాతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.మండలంలో పనిచేసే జర్నలిస్టులకు తమవంతు సహాయ సహకారాలు ఎళ్ల వేళలా ఉంటాయని తెలిపారు.తదుపరి పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు ప్రజల దృష్టికి ప్రజల అవసరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేది జర్నలిస్టులు అని కొనియాడారు.తదుపరి సీనియర్ పాత్రికేయులు పల్లా కొండలరావు మాట్లాడుతూ జర్నలిజం అంటే అవినీతి,అన్యాయాన్ని వెలికితీసే వాచ్ డాగ్ అని అభివర్ణించారు.జర్నలిజం మౌలిక సూత్రాలకు అనుగుణంగా మీడియా పని చేయాలని అన్నారు.ప్రజలకూ ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తు ప్రజల మన్ననలను పొందాలని సూచించారు.పరిశోధనాత్మక జర్నలిజం మాయమవుతో oదని,ప్రజల సమస్యలకు చోటు లేకుండా పోతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు మాట్లాడుతూ ప్రింట్ మీడియా ప్రతినిధులు వాస్తవాలను ప్రజలకు అందించి ప్రజల మన్ననలను పొందాలని ఆకాంక్షించారు.జర్నలిజం కత్తిమీద సాములాంటిదని జర్నలిస్టులు ప్రజల పక్షాన ఉంటూ ప్రభుత్వానికి,ప్రజలకు వారధిగా నిలవాలని మాజీ జెడ్పీటీసీ భానోత్ కొండా అన్నారు.సీనియర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు నూతనంగా ఏర్పడిన బోనకల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేస్తూ ప్రజా సమస్యల కోసం పనిచేయాలని సూచించారు.టిడిపి మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు,ప్రభుత్వాలకు మధ్య వారధి పత్రికలని,మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ పత్రిక సేవలు అమోఘమని కొనియాడారు.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం వద్దకు,ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళుతూ ప్రజల మన్ననలను పొందాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు అన్నారు.చిన్న పెద్ద పత్రికలంటూ ఏమీ తేడా లేవని నిజాన్ని నిగ్గు తేల్చే వారే నిజమైన పాత్రికేయులని సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ జిల్లా నాయకులు ఎంగిరి అన్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి మాట్లాడుతూ మండల కేంద్రంలో మొట్టమొదటిసారిగా ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభించడం శుభ పరిణామం అని రానున్న రోజుల్లో ప్రజా సమస్యలే మా గళంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పని చేస్తూ పత్రికా రంగంలో నూతన ఒరవడిని తీసుకొస్తామని అన్నారు.రావినూతల మాజీ సర్పంచ్ షేక్ వజీర్,వైఎస్ఆర్టీపీ మండల అధ్యక్షుడు షేక్ మౌలాలి,ఏసూపోగు హేమూన్,శ్రీపాటి నాగరాజు, కెవిపీస్ నాయకులు ఎసుపోగు బాబు,రైతు సంఘం నాయకులు బంధం శ్రీనివాసరావు,ఎస్టి సెల్ నాయకులు భూక్య శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్ కార్యదర్శి భూక్యా శ్రీను,ఉపాధ్యక్షులు మందా సత్యనందం, యార్లగడ్డ శ్రీనివాసరావు,వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బడే, ట్రెజరీ షేక్ బాజీ షరీఫ్,సహాయ కార్యదర్శి యంగళ గౌతం,ఆర్గనైజింగ్ సెక్రటరీ మర్రకట్ల సంజీవరావు,సభ్యులు యంగల అమరయ్య షేక్ పెంటు సాహెబ్ షేక్,మదర్ సాహెబ్,మాగీ ముఖేష్,నాగటి రాజశేఖర్,తగరం రమేష్,దారెల్లి రాకేష్, కొణతాపల్లి నాగేశ్వరరావు,వివి బ్రహ్మంజనేయులు ఉన్నారు.




# కమలాపురంలో ఘనంగా వెంకటరెడ్డి వర్ధంతి



**కారేపల్లి, మార్చి4, ప్రజా జ్యోతి**

రాంరెడ్డి వెంకట్ రెడ్డి చరిత్ర గుర్తుంచుకోదగిన నాయకుడని కమలాపురం కాంగ్రెస్ నాయకులు అన్నారు. మాజీ మంత్రి రాంరెడ్డి వెంకట్ రెడ్డి 8వ వర్ధంతిని సోమవారం సింగరేణి మండల పరిధిలోని కమలాపురం గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గమిడి నరసింహారావు ఆధ్వర్యంలో నాయకులు రాంరెడ్డి వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాంరెడ్డి వెంకట్ రెడ్డి ఎమ్మెల్యేగా, మంత్రిగా ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు అందించారన్నారు. నమ్ముకున్న కార్యకర్తలను తన భుజాలపై మోసే విధంగా రాంరెడ్డి నాయకత్వం ఉండేది అన్నారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని ఆ సమయంలోనే పరుగులు పెట్టించి కాంగ్రెస్ పార్టీని బలోపేతం దిశగా పనిచేశారన్నారు. నేడు ఈ ప్రాంతంలో కాంగ్రెస్ బలంగా ఉందంటే రాంరెడ్డి వెంకట్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన బలమైన పునాదులే కారణమన్నారు. ఎనిమిది సంవత్సరాలు గడిచినా రాంరెడ్డి వెంకట్ రెడ్డి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. సూర్యచంద్రులు ఉన్నంతవరకు వెంకట్ రెడ్డి పాలనను, ప్రజలపై చూపించిన అభిమానం, ఆప్యాయతలను, నమ్ముకున్న కార్యకర్త కోసం ఎంతవరకైనా వెళ్లే పోరాట పటిమను ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై కాంగ్రెస్ నాయకులు రేపాల సతీష్, వడ్డే సంపత్, వడ్డే ఉదయ్ కుమార్, వడ్డే కిషోర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు వడ్డే అనంతరామయ్య, వడ్డే సీతారామయ్య, వడ్డే కోటేశ్వరరావు, నాగళ్ళ బాబు, గుత్తా గంగయ్య, వడ్డే వెంకటేశ్వర్లు, వడ్డే రంగారావు, తేజావత్ బాబురావు, గుగులోతు శ్రీనునాయక్, సట్టు వీరభద్రం, వాంకుడోత్ గోపాల్ నాయక్, గుగులోతు రాజేందర్, ఆవుల శేఖర్, ఆవుల వెంకటేశ్వర్లు, తాతా సైదయ్య, కోలేటి రాంప్రసాద్, కోదుమూరి చంద్రశేఖర్, కోదుమూరి కృష్ణమాచారి, తెలుగుదేశం పార్టీ నాయకులు దూదిపాళ్ళ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# నీలాద్రి లో ప్రత్యేక ఆకర్షణగా 2,50,000 రుద్రాక్షలతో 14 అడుగుల భారీ శివలింగం



**పెనుబల్లి , మార్చి 04 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం నీలాద్రీశ్వర స్వామివారి దేవాలయం నందు మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా భారీ శివలింగాన్ని ఏర్పాటు చేయనున్నారు. నేపాల్ నుండి ప్రత్యేకంగా తెప్పించిన రెండు లక్షల యాభై వేల రుద్రాక్షల తో భారీ శివలింగాన్ని ఏర్పాటు చేసి, మహాశివరాత్రి రోజున సాయంత్రం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం ఆ రుద్రాక్షలను భక్తులకు ఉచితం గా అందించనున్నారు.

# ధరణి దరఖాస్తులపై సర్వే



కారేపల్లి, మార్చి 4 ప్రజా జ్యోతి : సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయల పల్లి రెవెన్యూ పంచాయతీ తొడిదలగూడెంలో ధరణిలో పెండింగ్ ఉన్న దరఖాస్తుల సర్వేలో భాగంగా ఆర్ ఐ. జార్జ్ ఆధ్వర్యంలో సోమవారం నేరుగా రైతులతో కలసి సమస్యలు పరిష్కరించారు. ధరణి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 1 నుంచి 9 వరకు జిల్లావ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తోంది. ఈసందర్భంగా తొడితల గూడెం లో ధరణి పోర్టల్ ద్వారా వచ్చిన భూ సమస్యలు, ఖాతా, సర్వేనంబర్లు, మిస్సింగ్, తప్పులు, పట్టాదారు పేర్లు, ఫొటోల్లో తప్పులు, విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు, పట్టా, అసైన్డ్ భూములు ప్రభుత్వ భూములుగా నమోదు వంటి తప్పులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రైతుల సమస్యలను పరిష్కరించారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, పంచాయితీ కార్యదర్శి బాణోత్ ఉమ, స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి

**ఏఐకేఎంఎస్ సింగరేణి మండల కమిటీ**

**కారేపల్లి,మార్చి 4,ప్రజాజ్యోతి:**



సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకే మెస్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం మిర్చి మార్కెట్ లో దోపిడి వ్యవస్థను నిర్మించాలని మార్కెట్కు వచ్చే రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అధిక కమిషన్లను అరికట్టాలని రైతుల సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా ధర్నా చేస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఆవు నూరి మదన్న అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ వి కోటేశ్వరరావు గారు ఎం రాజేంద్రప్రసాద్ బజ్జూరి వెంకటరామిరెడ్డి వై ప్రకాష్ శీలం సుదర్శన్ యం మురళి ఎస్ కే సుభాన్ వై జానకి ఉమామహేశ్వరరావు వి వి రావు తదితరుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ కారేపల్లి మండల కమిటీ సభ్యులు కోయల శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, ఆలయం గురవయ్య, బి వీరు, కుర్ర శ్రీనివాస్, ఎం రామ్మూర్తి, డి రామ్మూర్తి, కోమల్ రాంజీ తదితరులు డిమాండ్ చేసారు.